క్లుప్తంగా

నేడు ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

తంగళ్లపల్లి: జిల్లెల్ల గ్రామ పరిధిలో నిర్మించిన 26 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేసేందుకు లబ్ధిదారుల ఎంపిక శనివారం ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ దరఖాస్తుదారుల్లో అర్హులను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసి పట్టాలు అందజేస్తారని పేర్కొన్నారు.

జేసీబీతో ఫుట్‌పాత్ కూల్చివేత

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ఫుట్‌పాత్‌ను జేసీబీతో కూల్చివేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ప్రధాన రహదారి పక్కన స్థలం యజమాని అందులోకి వెళ్లేందుకు రోడ్డు కోసం ఏకంగా ఫుట్‌పాత్‌ను కూల్చివేశాడు.

అక్రమంగా మట్టి తరలింపు

తంగళ్లపల్లి: బస్వాపూర్‌లో అక్రమంగా మట్టి తరలింపు దందా యథేచ్ఛగా సాగుతోంది. అధికారుల కళ్లుగప్పి రాత్రికి రాత్రే జేసీబీలతో మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మైనింగ్, రెవెన్యూ అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా పని కానిచ్చేస్తున్నారు.

మద్యం తాగి నడిపితే చర్యలు

వేములవాడరూరల్: మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్‌ఐ అంజయ్య హెచ్చరించారు. ఫాజుల్‌నగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు.

సీసీఎల్ మంజూరు చేయాలి

ఎల్లారెడ్డిపేట: సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగులకు సెలవు దినాల్లో పని చేసిన రోజులకు సీసీఎల్ మంజూరు చేయాలని మండల విద్యాధికారి జి.కృష్ణహరికి టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం విన్నవించారు. మండల అధ్యక్షుడు కోటగిరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి నరేశ్, కొత్వాల్ ప్రవీణ్, శివ పాల్గొన్నారు.

శాశ్వత ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

వీర్నపల్లి: మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ అన్నారు. అన్ని రకాల అవసరాలకు ఆధార్ కార్డు కీలకమవుతున్న తరుణంలో ఆధార్ సెంటర్ లేకపోవడం విడ్డూరమన్నారు. సిరిసిల్ల నియోజకవర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, గజ్జెల అశోక్, గజ్జెల భూమరాజు, మల్యాల నవకాంత్, గజ్జెల దిలీప్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో విజయానికి కృషి

కోనరావుపేట: రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ అన్నారు. మండల కేంద్రంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించి తప్పనిసరిగా ఈ ఎన్నికల్లో విజయం సాధించాలన్నారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, ప్రధాన కార్యదర్శి బైరగోని సురేశ్‌గౌడ్, నాయకులు ఎడ్ల సుధాకర్, ఎల్లా రాంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

వేములవాడఅర్బన్: పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలపై అగ్నిమాపక శాఖ సిబ్బంది వివరించారు. వేములవాడ అగ్నిమాపక అధికారి అనిల్‌కుమార్, లీడింగ్ ఫైర్‌మెన్ రాజేంద్రప్రసాద్ తదితరులున్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

బోయినపల్లి: విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని తపస్ జిల్లా అధ్యక్షుడు గసికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలో శుక్రవారం నిర్వహించిన సభ్యత్వ నమోదులో భాగంగా నర్సింగాపూర్ హైస్కూల్‌లో మాట్లాడారు. రాష్ట్ర కార్యదర్శి జగన్‌మోహన్, శ్రీనివాస్, వెంకట్రావు, మధు, మోహన్‌కృష్ణ, నరేశ్, నరేందర్, పర్శరాం పాల్గొన్నారు.

చందుర్తి: ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు బూర సదానందం అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదును శుక్రవారం మండల శాఖ అధ్యక్షుడు గుడిమల్ల సురేశ్ ఆధ్వర్యంలో చేపట్టారు. జిల్లా కార్యదర్శి వంగ తిరుపతి, మంగళగిరి చక్రపాణి, అంబటి శంకర్, గడప రఘుపతిరావు, మెట్ట మహేశ్, కొమ్ముల జనార్దన్, కుమార్ జలంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

వీర్నపల్లి: జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ ఎస్కే సైనొద్దీన్, మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గంభీరావుపేట: ప్రతీ ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలని కేంద్ర సహకార బ్యాంక్ గంభీరావుపేట శాఖ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దమ్మన్నపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.



అమ్మవారికి బోనాలు

గంభీరావుపేట: ఆషాఢ మాసం సందర్భంగా గంభీరావుపేటలోని శాలీవాహనులు శుక్రవారం స్థానిక మహంకాళీ అమ్మవారికి బోనాలు సమర్పించారు.



మత్తడి పోచమ్మకు విప్ పూజలు

వేములవాడ: పట్టణంలోని తూర్పువాడ మున్నూరుకాపు కులస్తుల మత్తడి పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా శుక్రవారం ఉదయమే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమ్మవారి దయతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. మున్నూరుకాపు సంఘం నాయకులు తదితరులున్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

ఎల్లారెడ్డిపేట: ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంఈవో కృష్ణహరి, ఎస్సై మోతిరాం అన్నారు. రాచర్లగొల్లపల్లి సెక్షన్ పరిధిలోని రాచర్లగుండారంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయులు గనాధి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గోరింటాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, నాయకులు కలిసి మొక్కలు నాటారు. అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అంజలి, తహసీల్దార్ మారుతిరెడ్డి, ఏపీవో అరుణ, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, ఎఫ్‌బీవో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: గ్రామాల్లో రోడ్లకిరువైపులా



గుండారంలో మొక్కలు నాటుతున్న అధికారులు, విద్యార్థులు

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి ద్వారా వచ్చిన ప్రాజెక్టు సభ్యుడు శ్రీనివాస్ అన్నారు. చెక్కపల్లి గ్రామంలో గ్రీన్ కవరేజ్‌పై శిక్షణతోపాటు అవెన్యూ ప్లాంటేషన్ విశాల్ ప్రాజెక్టు టీం సభ్యులతో సందర్శించారు. సీఆర్‌డీ డీఆర్‌పీ ప్రేమ్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీడీ నర్సింహులు, కార్యదర్శి గడ్డం చందన పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

తంగళ్లపల్లి: ఐఐఐటీ బాసరలో సీట్లు సాధించిన విద్యార్థులను శుక్రవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, ఆర్టీఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్(వింకు) మండెపల్లి మోడల్ స్కూల్‌లో అభినందించారు. సిరిసిల్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించగా.. విద్యార్థులను శాలువాతో సత్కరించి మెమొంటోలు అందజేశారు.

కళాజాత ప్రదర్శన

చందుర్తి: మండల కేంద్రంలో ఐకేపీ ఇదిరాక్రాంతి పథకం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట శుక్రవారం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఐకేపీ ఏపీఎం రజిత, సీసీలు వనజ, శ్రీనివాస్, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించాలి

బోయినపల్లి: పాఠశాల విద్యార్థులకు అందించే మిడ్‌డే మీల్స్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీవో శ్రీధర్ సూచించారు. కొదురుపాక హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు.

క్యాన్సర్‌తో యువకుడి పోరాటం

ఎల్లారెడ్డిపేట: మధ్యతరగతి కుటుంబం.. ఉపాధి వేటలో గల్ఫ్‌బాట పట్టిన యువకుడిని అనారోగ్యం వెంటాడింది. చేసిన అప్పు తీరకముందే ఇంటికొచ్చాడు. వైద్యపరీక్షల్లో క్యాన్సర్ వచ్చిందని తేలడంతో వారి వేదనకు అంతులేదు. అంతలోనే వ్యాధి ముదరడంతో హైదరాబాద్‌లోని బసవతారకం ఆస్పత్రిలో చేరారు. ఇప్పటికే రూ.6లక్షలతో రెండు ఆపరేషన్లు కాగా.. పూర్తిగా కోలుకోవాలంటే మరో రూ.5లక్షలు ఖర్చు అవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. గూడునీడ లేని కుటుంబం కావడంతో దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

క్యాన్సర్‌తో మంచం పట్టిన యువకుడు

రాజన్నసిరిసిల్ల ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌కు చెందిన భారతం కుమార్(35) ఎలక్ట్రీషియన్. స్వగ్రామంలో ఉపాధి సరిగ్గా లేక రూ.3లక్షలు అప్పుచేసి దుబాయి వెళ్లాడు. అక్కడే పనిచేస్తుండగా స్పృహ తప్పి పడిపోయాడు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండడంతో మూడు నెలల్లోనే కంపెనీ ఇండియాకు పంపించింది. చేసిన అప్పు తీరక మనోవేదనతో కుమార్ ఇంటిబాట పట్టాడు. హైదరాబాద్‌లోని పలు ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోగా బ్రెయిన్ క్యాన్సర్ వచ్చినట్లు నిర్ధారించారు. రోజురోజుకు ఆరోగ్యం క్షీణిస్తుండడం.. చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. తెలిసిన వారి వద్ద అప్పు చేసి హైదరాబాద్‌లోని బసవ తారకం ఆస్పత్రిలో చేరాడు. తలకు రెండు సార్లు శస్త్రచికిత్స చేశారు. దీనికి ఇప్పటి వరకు రూ.6లక్షల వరకు ఖర్చు అయ్యింది. పూర్తిగా కోలుకోకపోవడంతో ప్రస్తుతం కీమోథెరపీ, రేడియోథెరపీ చేయించాల్సి



చికిత్స పొందుతున్న భారతం కుమార్

ఉంది. ఇందుకు మరో రూ.5లక్షలు ఖర్చు అవుతాయని వైద్యులు తెలిపారని కుమార్ భార్య భారతి తెలిపింది.

దాతల సాయం కోసం ఎదురుచూపులు

కుమార్‌ది నిరుపేద కుటుంబం. పని చేస్తేనే పూటగడిచే పరిస్థితి. ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈక్రమంలో దుబాయి వెళ్లేందుకు చేసిన రూ.3 లక్షల అప్పుతోపాటు క్యాన్సర్ ఆపరేషన్‌కు రూ.6లక్షలు తెలిసిన వారి దగ్గర అప్పులు చేశారు. ఇప్పుడు కీమోథెరపీ, రేడియోథెరపీ చేస్తేనే పూర్తిగా కోలుకుంటాడని వైద్యులు తెలపడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో ఆ కుటుంబం ఉంది. దాతలు స్పందించి ఆర్థిక సహాయం చేస్తే తన భర్త బతుకుతాడని భారతి వేడుకుంటోంది. సాయం చేయాల్సిన వారు ఫోన్ నంబర్ 93464 26974కు సంప్రదించాలని వేడుకున్నారు.



పెద్దూరు డబుల్ బెడ్‌రూంకాలనీలో కేక్ కట్ చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, నాయకులు



కోడె మొక్కు చెల్లించుకుంటున్న ప్రతాప రామకృష్ణ, రాపెల్లి శ్రీధర్ తదితరులు

బండి సంజయ్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల అర్బన్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పెద్దూరు డబుల్ బెడ్‌రూంకాలనీలోని పోచమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుమాల శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: స్థానిక వైశ్యభవనం వద్ద మహాన్నదానం నిర్వహించగా.. 2,000 మంది పాల్గొన్నారు. రెడ్డబోయిన గోపి, దుమాల శ్రీకాంత్, ఆడెపు రవీందర్, గజభీంకార్ చందు తదితరులున్నారు.

వేములవాడ: సనాతన ధర్మం కోసం ఎంతో కృషి చేస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ మరింత ఆరోగ్యంగా ఉంటూ ప్రజలకు మరిన్ని సేవలందించాలని కోరుతూ ఆయన జన్మదినం పురస్కరించుకొని బీజేపీ నాయకుడు ప్రతాప రామకృష్ణ వేములవాడ రాజన్నకు శుక్రవారం కోడె మొక్కు చెల్లించుకున్నారు. నాయకులు రాపెల్లి శ్రీధర్, గోపు బాలరాజు, బండ మల్లేశం, నామాల శేఖర్, కృష్ణ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: పాత బస్టాండ్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పీపుల్స్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు గంట అశోక్, కోడె రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ లక్పతినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పిట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రంలో మొక్కలు నాటారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పరశురామ్ ఎడపల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదారి నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: సీనియర్ నాయకుల సమావేశం నిర్వహించారు. మండల అధికార ప్రతినిధిగా నరేందర్‌ను ఎన్నుకున్నారు. వట్టెంల గ్రామంలో విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. బీజేపీ మండల అధ్యక్షుడు పరమేశ్ తదితరులున్నారు.

చందుర్తి: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మోకిలే విజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మార్త సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో బండి సంజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో కొండూరి రవీందర్‌రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

కోనరావుపేట: బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బైరగోని సురేశ్ తదితరులు పాల్గొన్నారు. మల్కపేటలోని రామాలయంలో పూజలు నిర్వహించారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు. బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి అడ్రస్.. కాంగ్రెస్

సిరిసిల్లటౌన్: సామాజిక న్యాయానికి అడ్రస్‌గా కాంగ్రెస్ మాత్రమే నిలుస్తుందని పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ అన్నారు. శుక్రవారం గాంధీచౌక్‌లో రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. క్యాబినెట్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.

రుద్రంగి: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం అభినందనీయమని రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. ప్రభుత్వం క్యాబినెట్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తూము జలపతి, తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, తిరుపతిరెడ్డి, నాయకులు తదితరులున్నారు.

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

ఇల్లంతకుంట: బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించకుండా కాంగ్రెస్ పార్టీ ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పడం ఒక కట్టు కథ అని మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. అసెంబ్లీ తీర్మానంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకొని బీసీలను మోసం చేస్తోందన్నారు.

మహాలక్ష్మి ఆలయంలో పూజలు

ఎల్లారెడ్డిపేట: ఆషాఢ మాసం పురస్కరించుకొని మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ, పెద్దమ్మ, ఎల్లమ్మ, దుర్గమ్మ ఆలయాల్లో పూజలు చేశారు. వనం రమేశ్, శ్రీరాం సుదర్శన్, వనం బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

కోనరావుపేట: కొలనూర్‌లో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి జలగం అరవింద్‌రావు రూ.75,555ను విరాళంగా అందజేశారు. గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పోచమ్మ ఆలయాన్ని తొలగించి దాని స్థానంలో నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నారు.

బీజేపీ తీరు సరికాదు

సిరిసిల్లటౌన్: ఏపీ మంత్రి నారా లోకేశ్‌కు ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ బహూకరించిన తెలంగాణ లేని దేశ చిత్రపటాన్ని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ ఖండించారు.

ముస్తాబాద్: నిధులు, నీళ్లు, నియామకాల కోసం పోరాడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకున్న ప్రజలను బీజేపీ, టీడీపీ అవమానాలకు గురి చేస్తున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పశు వైద్యశాల తనిఖీ

వేములవాడరూరల్: మండలంలోని పశు వైద్యశాలలను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.రవీందర్‌రెడ్డి తనిఖీ చేశారు. నూకలమర్రి, శాత్రాజుపల్లి గ్రామాల్లో పశు వైద్యశాలలను తనిఖీ చేసి సమయ పాలన పాటించి విధులు నిర్వహించాలన్నారు.

కొండూరి జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డిపేటలో కేక్ తినిపించుకుంటున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని మాజీ జెడ్పీటీసీ కార్యాలయంలో శుక్రవారం కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వరుస కృష్ణహరి, గుండారపు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక రామాలయంలో పూజలు చేశారు. సెస్ మండల డైరెక్టర్ నారాయణరావు, నాయకులు వెంకటస్వామిగౌడ్, వెంకటియాదవ్, కొమిరిశెట్టి లక్ష్మణ్, రాజారాం, ఎగదండి స్వామి, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులకు కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో మేనేజర్ గుంటి సాయికుమార్ శుక్రవారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. మేనేజర్ మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు జన్మదినం సందర్భంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

రుద్రంగి: కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో రుద్రంగి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై శుక్రవారం అవగాహన కల్పించారు. విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

గంభీరావుపేట: మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజ చేశారు. త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. విశ్వబ్రహ్మణ సంఘం నాయకుడు వేణు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్లటౌన్: జిల్లాలో అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరించాలని సీఐటీయూ నేతలు కోరారు. శుక్రవారం కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని కలిసి వీర్నపల్లి మండలంలో మృతిచెందిన అంగన్వాడీ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు.



గంభీరావుపేట: దోసలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన టాయిలెట్లను వినియోగంలోకి తీసుకురావడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. నిర్మించి ఏళ్లు గడుస్తున్నా వాటి తలుపులకు వేసిన తాళాలు మాత్రం తీయడం లేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
గంగారాం, ఎంఈవో, సెల్ నం.: 9949409108

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఎదిగొచ్చిన కొడుకు దూరమయ్యాడు

వేములవాడరూరల్: ఎదిగొచ్చిన కొడుకు హఠాత్తుగా ప్రాణాలు కోల్పోవడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. వృద్ధాప్యంలో తోడుగా నిలుస్తాడనుకున్న తనయుడు అర్ధంతరంగా తనువు చాలించడంతో వారి వేదనకు అంతులేకుండా పోయింది. ఉపాధి కోసం గల్ఫ్ దేశం సౌదీకి వెళ్లిన వేములవాడ రూరల్ మండలం నూకలమర్రికి చెందిన పెద్దవేని రాజ్‌కుమార్(21) దుబాయ్‌లో దాడి చేసిన గాయాలతో హైదరాబాద్‌కు వచ్చాక ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు. రాజ్‌కుమార్ డిగ్రీ వరకు చదివి డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఎక్కువ వేతనం వస్తుందనే ఆశతో నూకలమర్రి, వేములవాడ, కామారెడ్డి, బొంబాయిలకు చెందిన నలుగురు ఏజెంట్ల ద్వారా సౌదీకి వెళ్లాడు. ఏజెంట్లు చెప్పినట్లు డ్రైవర్ పనికాకుండా కూలీ పనులు చేయించడంతో రాజ్‌కుమార్ అక్కడి వారిని నిలదీశాడు. కోపోద్రిక్తులైన సౌదీకి చెందిన వ్యక్తులు కొట్టినట్లు రాజ్‌కుమార్ వారి తల్లిదండ్రులకు తెలిపాడు. వెంటనే తమ కొడుకు ఇంటికి



రోదిస్తున్న కుటుంబ సభ్యులు

రప్పించాలని ఏజెంట్లను కలువగా.. మరికొంత డబ్బు ఇస్తే రప్పిస్తామని చెప్పడంతో తెలిసిన వారి వద్ద అప్పు చేసి వారికి ముట్టజెప్పారు. నాలుగు రోజుల క్రితం వచ్చిన రాజ్‌కుమార్ హైదరాబాద్‌లోని బంధువుల ఇంటి వద్ద ఉన్నారు. అంతలోనే కడుపునొప్పి రావడంతో ఆస్పత్రికి తరలించగా చనిపోయాడు. లక్షలు పెట్టి సౌదీకి పంపితే కొడుకు ప్రాణం పోయిందని ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఏజెంట్లు చేసిన మోసంతోనే ఎదిగిన కొడుకు దూరమయ్యాడని కన్నీటిపర్యంతమయ్యారు. తమను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మండల కేంద్రంలోని సెస్ ఉప కార్యాలయం వద్ద రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా ఇద్దరికి స్వల్పంగా, ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని 108 అంబులెన్స్‌లో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



ప్రపంచ జనాభా దినోత్సవం

వేములవాడఅర్బన్: అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం, జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సుస్థిర అభివృద్ధిపై ప్రపంచ జనాభా ధోరణుల ప్రభావం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడారు. అధ్యాపకులు తదితరులున్నారు.

తంగళ్లపల్లి: మండెపల్లి మోడల్ స్కూల్‌లో లీడర్‌షిప్ ఎన్నికలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ మామిళ్ల విఠల్ తెలిపారు. జనాభా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, 6 నుంచి 12వతరగతి విద్యార్థులు 600 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం ఆర్థిక శాస్త్ర విభాగం అధ్యాపకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడారు. అధ్యాపకులు ఆంజనేయులు, ధర్మపురి, వాణి, శ్రావణ్, భిక్షమయ్య, మనోహర్, సుచరణ్, శైలజ, కృష్ణప్రసాద్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లిలో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆపద సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యమందించి ప్రాణాలు కాపాడాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బిల్లులు వెంటనే విడుదల చేయాలి

కోనరావుపేట: పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మధ్యాహ్న భోజన జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మండల మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

టీబీపై అవగాహన

బోయినపల్లి: కోరెం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా క్షయ వ్యాధిపై బోయినపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.కార్తీక్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు.